డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 8,51,332=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 6 వ ఆపోనెంట్స్ అయిన మీరు 18-04-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 18-04-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 250/2021
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
B.Sree Ramachandrudu మరియు 4 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు
1) B.Sreeramachandrudu S/o B.Pitchaiah (Late), H.No.28/1072- D4, Sadiq Nagar, Nandyala
2) M.Nagamaddaiah S/o M.Rayappa, Hostel welfare Officer, S.C.Hostel, Pagidyala, Nandyala (Dt)
3) D.Sankaranna, S/O D.Maddilety, Hostel Welfare officer, S.C.Hostel, Srisailam, Nandyla (Dt)
4) D.Abdul Jaleel S/o D.Abdul Rahiman, Hostel Welfare Officer, S.C.Hostel, Midthur.
5) M.Khadar Hussain, S/o M.Chinna Fakruddin, Hostel Welfare Officer, S.C.Hostel, Koilkuntla, Nandyala (Dt). ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 10,59,400=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ ఆపోనెంట్స్ అయిన మీరు 18-04-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 18-04-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

చాగలమర్రి మండలంలో సాగు చేసిన బొప్పాయి పంట

జిల్లా పాలనకు ఏడాది..

- అద్దె భవనాలు.. ఇరుకు గదులు.. - వేధిస్తున్న సిబ్బంది కొరత
- అరకొర సౌకర్యాలతో నామమాత్రంగా పాలన

మెట్ల కింద కూర్చున్న జెసి కార్యాలయపు సిబ్బంది

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నూతనంగా ఏర్పడిన నంద్యాల జిల్లాలో పాలనకు ఏడాది అయింది. అరకొర సౌకర్యాల మధ్య పాలన సాగుతోంది. జిల్లాల విభజనలో భాగంగా నంద్యాలను గత ఏడాది 2022 ఏప్రిల్ 4న జిల్లాగా ఏర్పాటు చేసిన విషయం విధితమే. జిల్లాకు తగ్గట్టు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. నంద్యాలను జిల్లాగా చేసినప్పటికి తగ్గటుగా నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి పనులు నామమాత్రంగానే జరుగుతున్నాయి.

అద్దె భవనాలు, ఇరుకు గదుల్లో కార్యాలయాలు

జిల్లా ఏర్పడి ఏడాదైనా నేటికీ అద్దె భవనాల్లోనే పాలన కొనసాగుతుంది. జిల్లా అయితే రూపురేఖలు మారుతాయాన్న ఇక్కడి ప్రజల ఆశలు అడియాశలుగానే మిగిలాయి. జిల్లా కలెక్టరేట్ తాత్కాలికంగా వ్యవసాయ పరిశోధన సంస్థలో ఏర్పాటు చేసినప్పటికి కలెక్టర్ కార్యక్రమం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలాగే ఉంది తప్ప కలెక్టర్ కార్యాలయంలా లేదు. విశాలమైన గదులు లేకపోవడంతో కలెక్టర్ ఛాంబర్‌లో పది మందికూడా కూర్చోలేని స్థితి ఉంది. జెసి ఛాంబర్‌లోకి ఐదుగురు వెళ్లితే ఇరుకుగా ఉంటుంది. ఇక కలెక్టర్, జెసిలకు ప్రత్యేకంగా అంటూ ఎసి గదులంటూ లేకపోవడం కొసమెరుపు. జెసి కార్యాలయ సిబ్బంది ఏకంగా మెట్ల కింద టేబుల్ వేసుకొని విధులు నిర్వహిస్తున్నారు. సిసికి కూర్చోడానికి కనీసం ఒక రూమ్ కూడా లేదు. కలెక్టర్ కార్యాలయంలోనే మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉంది. ఇక బిఎస్ఎన్ఎల్ టవర్స్ వద్ద క్వార్టర్స్‌లో ఐసిడిఎస్, ఫిషరీస్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా సర్వే రికార్డుల శాఖ, జిల్లా సహకార శాఖ, జిల్లా ఉద్యాన శాఖ, సూక్ష్మ బిందు సేద్యం, వంటి కార్యాలయాలు ఉన్నాయి. ఇరుకు గదులు ఉండడంతో సిబ్బంది అలాగే కాలం వెలిబుచ్చుతున్నారు. కనీసం మూత్రశాలలు కూడా సరిగా లేకపోవడంతో మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగడానికి కనీసం నీరు కూడా లేకపోవడంపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బయట నుండి బాటిల్స్ తెచ్చుకోవడం, లేకపోతే డబ్బులు వెచ్చించి నీళ్ల క్యాన్లు తెప్పించుకోవాల్సిన పరిస్థితి ఉంది.

జిల్లాలో సిబ్బంది కొరత...

కొత్త జిల్లాలో సిబ్బంది కొరతతో పాలన ముందుకు సాగడం లేదు. కావాల్సిన ఉద్యోగులను, సిబ్బందిని పూర్తిస్థాయిలో కేటాయించకపోవడం వలన ఉన్న సిబ్బందిపై పని భారం తీవ్రంగా పడుతుంది. రెవిన్యూ విభాగంలో అత్యధికంగా మండలాల నుండి సిబ్బందిని డిప్యూటేషన్‌పై తెచ్చుకొని పని చేయించు కుంటున్న పరిస్థితి నెలకొంది.కొత్తగా పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. జిల్లా విద్యా శాఖలో డిఇఒ ఇన్‌చార్జిగానే ఉన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కో - ఆర్డినేటర్ కూడా డిఇఒనే చూస్తున్నారు. రెండు పోస్టులు కావడంతో పని భారం పెరిగి విధులకు న్యాయం చేయలేకపోతున్నారు. పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ పోస్టు ఖాళీ ఉండగా ఈ బాధ్యతను ఏడి స్థాయిలో ఉన్న ఓ అధికారే నిర్వర్తిస్తున్నారు. 9 సీనియర్ అసిస్టెంట్లు, నలుగురు జూనియర్ అసిస్టెంట్లు, ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ ఒక్కరిని ఇచ్చారు. ఈ శాఖకు ఏడాది అయినా సొంత భవనాన్ని ఏర్పాటు చేసుకోలేని పరిస్థితి ఉంది. సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంప్యూటర్లు, ప్రింటర్ వంటి సరిపడ లేకపోవడంతో అనేక సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. జిల్లా పంచాయతీ కార్యాలయంలోనూ ఇదే పరిస్థితి. గ్రేడ్-1 నుంచి గ్రేడ్-4 పోస్టులు 142 ఖాళీ ఉన్నాయి. గ్రేడ్-2 పోస్టులు 21, టైపిస్టులు 2, ఒక రికార్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీ ఉన్నాయి. ఇంత పెద్ద విభాగం అయిన జిల్లా పంచాయితీ కార్యాలయంలో ఏఒ పోస్టును భర్తీ చేయలేదు. వీటిని భర్తీ చేయడంలో జిల్లా ఉన్నత అధికారులు దృష్టి పెట్టలేదని విమర్శలు వస్తున్నాయి. ఇలా అనేక శాఖల్లో నేటికీ పూర్తి స్థాయి సిబ్బంది లేరు. జిల్లా కేంద్రంగా నంద్యాల ఏర్పడినప్పటికి స్వరూపం మార్చడంలో, కలెక్టర్ కార్యాలయంకు ఇంతవరకు స్థలం సేకరించలేదు. కలెక్టరేట్ ఎక్కడ ఏర్పాటు కాబోతుందో అధికారుల్లోనే స్పష్టత లేదు. స్త్రీశిశు సంక్షేమ శాఖలోనూ రెగ్యులర్ పిడి లేకపోవడంతో పాలన అంతంత మాత్రంగానే ఉంది.

జిల్లా కలెక్టర్ కార్యాలయం

'బొప్పాయి'కి వైరస్

- భారీగా తగ్గిన దిగుబడి - పడిపోయిన ధరలు
- పెట్టుబడి కూడా రావడం లేదంటున్న రైతులు

ప్రజాశక్తి - చాగలమర్రి

బొప్పాయి పంటకు వైరస్ తెగుళ్ల సోకడంతో దిగుబడి పూర్తిగా తగ్గింది. మరోపక్క ధర కూడా పతనం కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మండలంలోని చిన్నవంగలి, చాగలమర్రి, చక్రవర్తులపల్లె తదితర గ్రామాల్లో 300 ఎకరాల్లో బొప్పాయి సాగు చేశారు. ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.80 వేలు పెట్టుబడి పెట్టి సాగు చేశారు. ఈ పంట వైరస్ మూలంగా ఆకులు ముడుచుకపోయి పండుబారాయి. దీంతో దిగుబడి రావడం లేదు. ఎకరాకు 30 టన్నులు దిగుబడి రావాల్సి ఉండగా కేవలం 10 టన్నులు మాత్రమే వస్తోంది. పెట్టుబడి కూడా చేతికందే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. గత నెలలో టన్ను రూ.18 వేలు ధర పలికింది. ప్రస్తుతం రూ.8 వేలకు పడిపోయింది. దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. రంజాన్ మాసంలో ప్రతి ఏడాది బొప్పాయి పంటకు అధిక ధరలు ఉండేవి. కానీ ఈ ఏడాది ధరలు పతనమయ్యాయని రైతులు వాపోతున్నారు. వ్యాపారులు నిర్ణయించిన ధరకే విక్రయించాల్సి వస్తోందని, దీని వల్ల నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం కాయలు పక్వానికి వచ్చి కోత కోసే సమయంలో ధరలు పతనమై రైతులు నష్టపోతున్నారు. పెట్టుబడి రూపంలో రూ.2 కోట్ల దాకా నష్టం వాటిల్లిందని రైతులు అంటున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు. రైతులు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం ద్వారా ఉద్యాన పంటలకు రాయితీలు అందడం లేదు. బొప్పాయికి సోకిన వైరస్ నిర్మూలనకు సూచనలు, సలహాలు ఇచ్చి ఆదుకోవాలని ఉద్యాన అధికారులను రైతులు కోరుతున్నారు.

నష్టపోతున్నాం

రెండున్నర ఎకరాల్లో బొప్పాయి పంట సాగు చేశా. ఎకరాకు రూ.80 వేలు పెట్టుబడి పెట్టా. నాటిన కొన్ని నెలలకే వైరస్ సోకడంతో చెట్లు దెబ్బతింటున్నాయి. కాపు సక్రమంగా అందడం లేదు. దిగుబడి కూడా తగ్గిపోయింది. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేవిధంగా లేదు. ధర ఒక్కసారిగా పతనమైంది. దీంతో భారీగా నష్టపోవాల్సి వస్తోంది. పరిహారం అందించి ఆదుకోవాలి.ఉద్యాన పంటలకు రాయితీ కల్పించాలి.

- రైతు సంజీవరెడ్డి, చిన్నవంగలి గ్రామం

ప్రభుత్వం ఆదుకోవాలి

ఎకరం పొలంలో బొప్పాయి పంట సాగు చేశా. రూ.1.50 లక్షలు పెట్టుబడి పెట్టా. వైరస్ వల్ల దిగుబడి తగ్గింది. గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నాం. వ్యాపారులు నిర్ణయించిన ధరకే విక్రయించాల్సి వస్తోంది. మార్కెట్ సౌకర్యం కల్పించి ప్రభుత్వమే ఆదుకోవాలి.

- రైతు వేమిరెడ్డి సంజీవరెడ్డి, చిన్నవంగలి గ్రామం.

నేడు జగ్జీవన్ రామ్ జయంతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నేడు బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవాలను నంద్యాలలోని కొత్త బస్టాండ్ దగ్గర జరుపనున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, తదుపరి జయంతి ఉత్సవాలకు సంబందించిన సమావేశం విక్టోరియా రీడింగ్ రూమ్‌లోని సమావేశ ప్రాంగణంలో జరుపనున్నట్లు తెలిపారు.

జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి మైనారిటీ వర్గానికి చెందిన నాయకులు, ప్రజలందరు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రంజాన్ వేళలు

బుధవారం
ఇఫ్తార్ : 6 : 36

గురువారం
సహేరి : 4 : 47

తృటిలో తప్పిన పెను ప్రమాదం

- విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న స్కార్పియో
- వాహనంపై వైర్లు పడి దగ్ధం - ప్రాణాలతో బయటపడ్డ నలుగురు

ప్రజాశక్తి - అవుకు

మండలంలోని సింగనపల్లె గ్రామ సమీపాన అవుకు-కోవెలకుంట్ల రహదారిలో స్కార్పియో వాహనం బ్రేక్ ఫెయిలై విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో విద్యుత్ వైర్లు తెగి వాహనంపై పడడంతో పూర్తిగా దగ్ధమైంది. వాహనంలో ఉన్న నలుగురు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. వివరాలు.. అవుకు పట్టణానికి చెందిన మల్లికార్జున్, తన ఇద్దరు పిల్లలు, స్నేహితుడు మౌలాలిలతో కలిసి స్కార్పియో వాహనంలో సంఘపట్టణం గ్రామానికి బయల్దేరాడు. సింగనపల్లె గ్రామ సమీపానికి రాగానే బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపు చేయలేక ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టారు. విద్యుత్ స్తంభం విరిగి తీగలు వాహనంపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు వెంటనే అద్దాలను పగలగొట్టి అందులో ఉన్న వారిని బయటకు తీశారు. స్వల్ప గాయాలైన మల్లికార్జున, మౌలాలిలను 108లో బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వాహనం మంటల్లో చిక్కుకోవడంతో బనగానపల్లె ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

స్వల్పంగా గాయపడ్డ వ్యక్తిని అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం.

పూర్తిగా కాలిపోయిన స్కార్పియో వాహనం

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ

గిరిజనులకు మెరుగైన వైద్యం : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని డిఎంహెచ్ఒ వెంకటరమణ ఆదేశించారు. మంగళవారం మండలంలోని నారాయణపురం పిహెచ్‌సిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన గూడెంలోని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వేసవికాలంలో ఎండబెట్ట తగిలి అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని, వైద్య ఆరోగ్య సిబ్బంది అడవి బిడ్డలకు తగిన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. మండ లంలోని అడవి బిడ్డలందరికీ అత్యంత మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాల్లో సాయమందిస్తా

- డాక్టర్ రామిరెడ్డి

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

పేదలకు విద్య, వైద్య రంగాల్లో సాయం చేయడానికి ఎప్పటికీ ముందుంటానని డాక్టర్ రామిరెడ్డి సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణ శివారులోని హరిబాల ట్రస్ట్‌లో వున్న తల్లితండ్రులు లేని పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు డాక్టర్ రామిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పేద విద్యార్థుల కోసం చుక్కా ప్రకాష్ హరిబాల ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషమని కొనియాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని అన్నిరంగాల్లో ముందుండాలన్నారు. పేదరికం చదువుకు అడ్డుకాకూడదని అన్నారు. ఇలాగే తన సేవా కార్యక్రమాలు ఎల్లపుడు పేద ప్రజల కోసం చేస్తుంటానని తెలిపారు. కార్యక్రమంలో రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు, పెద్దిరెడ్డి, ట్రస్ట్ నిర్వాహకులు చుక్క అర్లప్ప, అభిలాష్, రాముడు, విద్యార్థులు ఫాల్గొన్నారు.

అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ చేస్తున్న డాక్టర్ రామిరెడ్డి

ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని టిబి రోడ్డులో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, విశ్వ మానవ సేవ సమితి వారు సంయుక్తంగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. విశ్వ మానవ సేవా సమితి నిర్వాహకులు శివప్రసాద్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తాలూకా అధ్యక్షులు కరణం శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు ముల్లా నిజాముద్దీన్, కోశాధికారి వై.నాగరాజు, సభ్యులు టివిఎస్వీ ప్రసాద్‌లు పలువురికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ యూనియన్ సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మజ్జిగ వితరణ కార్యక్రమం మొదటగా చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో దాతల సహకారంతో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత నిచ్చే దిశగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రమాదంలో ప్రజాస్వామ్యం : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎందరో మహానుభావులు ప్రాణాలర్పించి సాధించిన ప్రజాస్వామ్య ప్రభుత్వం నేడు ప్రమాదంలో పడిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో సిపిఐ జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా కార్యదర్శి సుంకయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా మృతి చెందిన సీనియర్ నాయకులకు, సినీ రంగ కళాకారులకు, రాజకీయ పండితులకు రుద్రవరం మండల కార్యదర్శి భాస్కర్ సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజానీకాన్ని రక్షించుకునేందు కోసం ఈనెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మే 15 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి తలపెట్టిన పాదయాత్రలు కొనసాగిస్తామని తెలిపారు. 2024 ఎన్నికల్లో మతతత్వ పార్టీ బిజెపిని గద్దె దించేందుకు వామపక్ష పార్టీలతో కలిసి సిపిఐ ప్రధాన పాత్ర పోషించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్‌లు మాట్లాడారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి, రాధాకృష్ణ, అనుబంధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు

తాగునీటి సమస్య పరిష్కరించాలి

- సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని వెంగల్ రెడ్డి నగర్, అర్బన్ కాలనీ, వీరభద్ర ఏరియాలలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ రణధీర్, టౌన్ నాయకులు స్వాములు, రామ్ నాయక్, ఇస్మాయిల్ మాట్లాడారు. పట్టణంలోని వెంగళరెడ్డి నగర్, అర్బన్ కాలనీ, వీరభద్ర ఏరియాలలో జనాభా పెరిగిన జనాభాకు అనుగుణంగా మున్సిపాలిటీ అధికారులు నీటిని కుళాయిలకు వదలడం లేదన్నారు. వేసవిలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, వారానికి రెండు రోజులు మాత్రమే నీటిని వదులుతున్నారని చెప్పారు. ఆ వదిలే నీళ్లు కూడా కేవలం అరగంట మాత్రమే వస్తున్నాయన్నారు. కనీస అవసరాలకు కూడా నీళ్లు సరిపోవడం లేదన్నారు. చేతి పంపు బోరింగులు ఉన్నప్పటికీ మరమ్మతులకు గురై పనిచేయడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పెరిగిన జనాభా కనుగుణంగా ఇద్దరు వాటర్ మెన్లను ఏర్పాటు చేసి ప్రజల అవసరాలకు అనుగుణంగా కుళాయిలకు నీళ్లను వదలాలని, చెడిపోయిన హ్యాండ్ పంపు బోరింగ్‌లను రిపేరు చేయాలని డిమాండ్ చేశారు.

సంతకాలు సేకరణ చేపడుతున్న సిపిఎం నాయకులు

పది పరీక్షల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎపిఎస్ఆర్‌టిసి పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి టి.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉచిత ప్రయాణం పదవ పరీక్షలు మొదలైన రోజు నుంచి 18వ తేదీ వరకు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు వారి హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చునారు. పాఠశాలల హెచ్ఎంల అభ్యర్థన మేరకు జిల్లాలో 15 స్పెషల్ బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు.

మాట్లాడుతున్న ఎపిఎం

6న వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం

ప్రజాశక్తి - శిరివెళ్ళ

సిరివెళ్ల మండల కేంద్రంలో ఈ నెల 6న నిర్వహిస్తున్న వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐకెపి ఎపిఎం పుణ్యవతి కోరారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో వివోఏలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 3న జరగాల్సిన వైయస్సార్ ఆసరా కార్యక్రమం 6వ తేదీ జరగనున్నదని చెప్పారు. వైయస్సార్ ఆసరా పథకంలో భాగంగా మూడవ విడత అక్కాచెల్లెమ్మల ఖాతాల్లో ప్రభుత్వం ఎనిమిది కోట్ల ముప్పై ఒక లక్షకు పైగా జమ చేయనున్నదని చెప్పారు. ప్రతి అక్క చెల్లెమ్మ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పట్టణ అధ్యక్షుడిని మార్చాలని చలో నంద్యాల

- ఆత్మకూరు వైసిపిలో బయటపడ్డ విబేధాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఆత్మకూరు వైసిపిలో విబేధాలు బయటపడ్డాయి. ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడిని మార్చాలని పలువురు నాయకులు మంగళవారం చలో నంద్యాల చేపట్టారు. మండల వైసిపిలో అంతర్గత కుమ్ములాటలో భాగంగా పలువురు వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పట్టణ అధ్యక్షుడిని మార్చాలని ఆత్మకూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌ఛార్జీలు చలో నంద్యాల కార్యక్రమం పేరుతో 150 మందికి పైగా కార్యకర్తలు, నాయకులు నంద్యాలకు వెళ్లారు. ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడిపై తమ అసంతృప్తిని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి వివరించారు. తప్పని పరిస్థితుల్లో వైసిపి పట్టణ అధ్యక్షులు అంజాద్ అలిని మార్చేందుకు ఎమ్మెల్యే అంగీకరించినట్లు తెలుస్తోంది. పార్టీలో పట్టణ అధ్యక్షుడిగా కీలకంగా వ్యవహరిస్తున్న అంజాద్ అలీ స్థానంలో మరొకరిని నియమించాలనే ఆలోచనతో శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తన నివాసంలో జరిగిన సమావేశంలో తెలిపినట్లు సమాచారం. ప్రస్తుతం పట్టణ అధ్యక్షుడిగా విధులు నిర్వహిస్తున్న నాయకుడిపై తీవ్రమైన వ్యతిరేకత, అసంతృప్తి ఉండడంతో ఈ నాయకుడిని పట్టణ పదవీ బాధ్యతల నుంచి పక్కన పెట్టనున్నట్లు తెలుస్తోంద. ఆత్మకూరు పట్టణానికి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్, వరాల మాలిక్, ఎన్ఎస్.సయ్యద్ మీర్, 3వ వార్డ్ కౌన్సిలర్ మీర్ యూనిస్‌తోపాటు మరో ఇద్దరు నూతన పట్టణ అధ్యక్షుడి పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

మహిళల పక్షపాతి జగనన్న ప్రభుత్వం

- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు అక్కచెల్లెళ్లు నమ్మొద్దు
- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

బేతంచెర్ల : వైఎస్‌ఆర్ ఆసరా చెక్కును అందజేస్తున్న మంత్రి, ఎంపీ

ప్రజాశక్తి - బేతంచెర్ల

దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళల పేరు మీద అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళల పక్షపాతిగా నిలుస్తున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక షిరిడీ సాయిబాబా కళ్యాణ మండపంలో వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపి పోచ బ్రహ్మానందరెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. అంతకుముందు బేతంచెర్ల పట్టణంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శేషారెడ్డి హైస్కూల్ సమీపంలో వైయస్సార్ చేయూత మహిళా మార్ట్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 40 లక్షల మహిళల వాటా ధనంతో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ లాభదాయకంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. బేతంచర్ల మండలంలో 1352 పొదుపు గ్రూపులకు రూ.33 కోట్ల 23 లక్షల 57 వేల 231 లు చెల్లించినట్లు తెలిపారు. మూడో విడతగా 8 కోట్ల 30 లక్షల 76 వేల 431 రూపాయలు చెల్లించడం జరుగుతున్నదన్నారు. మొదటి విడత బేతంచెర్ల మండలంలో జూన్, జూలై లోపు గోరుకల్లు రిజర్వాయర్ నుండి తాగునీరు అందించడం తథ్యమన్నారు. రెండో విడత, మూడో విడతగా ప్యాపిలి మండలంలో కూడా నీరు అందిస్తామని తెలిపారు. అనంతరం పొదుపు మహిళలు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం సిఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పొదుపు మహిళలు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బేతంచర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మద్దిలేటి స్వామి చైర్మన్ రామచంద్రుడు, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, మెప్మా పీడీ శివలీల, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, రంగస్వామి, గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, బేతంచెర్ల ఏపిఎం లింగమయ్య గౌడ్, వనిత మహిళా మండలి ప్రెసిడెంట్ లక్ష్మీ దేవమ్మ, బలపాలపల్లె ప్రెసిడెంట్ చిన్న మద్దమ్మ, గూని నాగరాజు, పొదుపు మహిళలు పాల్గొన్నారు. **ప్యాపిలి :** ప్యాపిలి మండలంలో 931 పొదుపు సంఘాల మహిళలకు 9,196 మందికి రూ. 4 కోట్ల 86 లక్షల 55 వేల 838 రూపాయలు వైఎస్‌ఆర్ ఆసరా చెక్కులను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం వెంగళాపల్లె వద్ద టూరిజం, మూడు కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మీట్ చైర్మన్ శ్రీరాములు, జడ్పిటిసి శ్రీరామిరెడ్డి, ఎంపీపీ గోకుల లక్ష్మీ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, సర్పంచి లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, పోతొద్దీ కృష్ణమూర్తి, ఎంపీడీవో ఫజుల్ రెహమాన్ పాల్గొన్నారు. **సంజామల :** సిఎం జగన్మోహన్ రెడ్డి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మండలంలోని గిద్దలూరు గ్రామంలో సాయి కళ్యాణ మండపంలో మూడో విడత ఆసరా వారోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలు పొదుపు మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చిన్నబాబు, అన్ని గ్రామాల నుంచి మహిళా సంఘాలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పాణ్యం :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. పాణ్యంలో నిర్వహించిన వైఎస్‌ఆర్ ఆసరా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం మండలంలోని 749 పొదుపు సంఘాలకు మంజూరైన 4 కోట్ల 27 లక్షల25 వేల 530 రూపాయలు ఆసరా చెక్కును మహిళలకు అందజేశారు. అంతకుముందు మండలంలోని తమ్మరాజు పల్లె గ్రామంలో సెల్ టవర్ (ట్రాన్స్‌ఫార్మర్) నుండి వచ్చిన అగ్నిప్రమాదం వల్ల కాలి బూడిదయిన పంటను ఎమ్మెల్యే పరిశీలించారు. బాధిత రైతుకు తగిన న్యాయం చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి హుసేన్ బీ, సర్పంచి పల్లవి, వైస్ ఎంపిపి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ దస్తగిరి, తహశీల్దార్ మల్లికార్జున రెడ్డి, ఇఒ అనూరాధ, ఎపిఎం ప్రసాద్, ఎపిఐ సుధాకర్ రెడ్డి, వైసిపి నాయకులు సూర్య నారాయణ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, మేకల సుబ్బా రాయుడు, చందమామ బాబు, తమ్మరాజుపల్లె శేషు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరళమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, మహిళలు పాల్గొన్నారు.

సంజామల : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

పాణ్యం : వైఎస్‌ఆర్ ఆసరా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా మాజీ ఎమ్మెల్యే భూమా పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పుట్టిన రోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుదామనే నినాదంతో తక్కువ మైక్రాన్‌తో తయారైన కవర్లను నంద్యాలలోని గాంధీ చౌక్ సెంటర్, బస్టాండ్ దగ్గర చిన్న వ్యాపారస్తులకు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, టిడిపి ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి, కౌన్సిలర్స్ నాగార్జున, పట్టణ వైస్ ప్రెసిడెంట్ ఆయుబ్ బాషా, ఉప్పరి సురేష్ కుమార్, నంద్యాల అసెంబ్లీ తెలుగు యువత అధ్యక్షులు మంచాల అవినాష్ రెడ్డి, ముద్ద నాగ నవీన్, నంద్యాల యూత్ లీడర్ గుల్లి, బాషా, బుజ్జి, బాలు, కైలాష్, హరిబాబా, మధు, నాయుడు ,చెన్నయ్య పాల్గొన్నారు.

డాక్టర్ అచ్చెన్న హత్యపై విచారణ చేపట్టాలి

- దళిత సంఘాలు డిమాండ్

ప్రజాశక్తి - శ్రీశైలం

కడప జిల్లాలో హత్యకు గురైన పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అచ్చెన్న హత్యపై హైకోర్టు న్యాయమూర్తి చే విచారణ జరిపించాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం స్థానిక విలేకరులతో నాయకులు జనార్ధన్, కాంతారావు మాట్లాడారు. తక్షణమే పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్ర కుమార్‌ను విధుల్లోంచి తప్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళిత అధికారులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సామాన్య దళిత ప్రజల పై దాడులు అధికమయ్యాయని అన్నారు. నాటి డాక్టర్ సుధాకర్‌పై దాడులు చేయించి మరణించే వరకు వదిలిపెట్టలేదన్నారు. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాలలో దళితులపై పెత్తందారులు దాడులు చేస్తూనే ఉన్నారని తెలిపారు. దాడులు చేస్తున్న వారిపై నామమాత్రంగా కేసులు పెట్టి పోలీసులు చేతులు దులుపు కుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నోరు మెదపకుండా ఉంటుందని ఆరోపించారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్క దళితుడు గమనిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

అనాధ బాలబాలికలు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ పథకానికి అర్హులైన అనాధ బాల బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ అధికారిని తేజేశ్వరి మంగళవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఈ పథకానికి అర్హులైన బాలబాలికలకు నెలకు రూ.4 వేల చొప్పున ప్రభుత్వం వారి పోషణకు చెల్లిస్తుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం స్థానిక మహిళా శిశు సంక్షేమ కార్యాలయంలో, అంగన్వాడీ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆశా దినోత్సవం

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రసాద్, శ్రావణి మాట్లాడుతూ ప్రతినెలలో మొదటి మంగళవారం, మండలంలోని ఎంఎల్‌హెచ్‌పిలు, సచివాలయ ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ప్రతి వారంలో రెండు రోజులు బుధవారం, శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకాలు వేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎంఎల్‌హెచ్‌పిలు, సచివాలయ ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - రుద్రవరం

సచివాలయ కార్యదర్శులు విధులను అంకితభావంతో నిర్వహిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎంపిడిఒ మధుసూదనరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ ఆయుష్మాన్ భారత్, ఎస్‌డిసి గోల్స్, సిబ్బంది హాజరు, పారిశుధ్యం, తాగునీరు తదితర అంశాలపై మాట్లాడారు. సమావేశంలో ఏవో వరలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ షఢ్రక్ బాబు, సచివాలయ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

10న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పొదుపు భవనంలో ఈనెల 10న బనగానపల్లె మండల సర్వసభ్య సమావేశాన్నిఎంపీపీ మానసవీణ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివరామయ్య మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పుట్టిన వేడుకలను బేతంచెర్ల పట్టణంలో నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పుట్టపాశం వెంకటేశ్వర్లు, తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల సుజాతమ్మ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డోన్ నియోజకవర్గానికి చేసిన సేవలు అమోఘమని, నియోజకవర్గం ప్రజలు ఎప్పుడు గుర్తుంచుకుంటారని చెప్పారు. ఆమె మంచి ఆరోగ్యంతో ప్రజాసేవ చేయడానికి సంతోషంగా ఉండాలని కోరారు. అనంతరం బేతంచెర్ల శ్రీ శేషారెడ్డి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుభాన్, భూపాల్, నాగేశ్వరరావు, సుమన్, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

యువత క్రీడల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి సతీమణి థాయ్ బాక్సింగ్ రాష్ట్ర చైర్మన్ బిసి ఇందిరా పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండలంలోని మీరాపురం గ్రామానికి చెందిన యువకులకు వాలీబాల్, నెట్‌ను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. వేసవిలో యువత పెడదారి పడకుండా క్రీడల్లో రాణించాలని, రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలన్నారు.

క్రీడాకారులకు వాలీబాల్, నెట్‌ను పంపిణీ చేస్తున్న బీసీ ఇందిరా

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : చైర్మన్

ప్రజాశక్తి - డోన్

వైసిపి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని 10వ సచివాలయ పరిధిలో 17వ వార్డు నందు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు సంక్షేమ పథకాల లబ్ధిని జమ చేస్తున్నట్లు చెప్పారు. వార్డులలో ప్రతి ఇంటికి తిరుగుతూ మూడు సంవత్సరాల కాలంలో లబ్ధిదారులకు పథకాలు ఏమేమి అందాయనే వాటిపై బుక్ లెట్‌ను అందజేశారు. వార్డులలో ఇంకా నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికలలో వైసిపిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి.జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు టి.ఇ. దినేష్ గౌడ్, నాగేంద్ర, ఆర్ట్ రమణ, సుంకన్న, నాయకులు డంకేష్, భాస్కర్, మహేంద్ర నాయుడు, గోపాల్, దస్తగిరి, అశోక్, మున్సిపల్, మెప్మా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బుక్ లెట్ ను అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

రైతులను ఆదుకుంటాం

- 10 నుండి గడపగడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గత నెలలో అకాల వర్షం వలన పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఫోన్లో ఆయన మాట్లాడుతూ వడగండ్ల వానతో మొక్కజొన్న, మిరప, మినుము తదితర పంటలను సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఆదుకోవాలని సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కలిసి నియోజకవర్గ రైతులకు జరిగిన నష్టాన్ని వివరించామన్నారు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రతి రైతు తమ పొలంలో సాగు చేసిన పంటను క్రాప్ తప్పనిసరిగా చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే రైతులను కోరారు. ఒకవేళ పంట వేయకున్నా కూడా తాము పంట వేసుకోలేదని వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వ్యవసాయ అధికారులు కూడా ప్రతి రైతు తమ పొలంలో పంటను సాగు చేశాడా, చేయలేదా అన్న వివరాలను పూర్తిస్థాయిలో పొందుపరచాలన్నారు. ఇందువల్ల మన ప్రాంతంలో ఎంత మంది రైతులు సాగు చేశారన్న వివరాలు, చేయని వివరాలు కూడా అధికారులకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈనెల 10 నుండి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే గంగుల (ఫైల్)

రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించండి

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండలానికి రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించాలని మండల ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు. కార్యాలయంలో రెగ్యులర్ తహశీల్దార్ లేకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. తాత్కాలిక ఇంచార్జి తహశీల్దార్ కార్యాలయానికి ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియక పలు సమస్యలతో వచ్చిన వారికి పరిష్కారం కాక నిరాశతో వెనుదిరిగి పోవాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన వెంకట శివ డిప్యూటీ కలెక్టర్‌గా ప్రమోషన్ రావడంతో ఆయన బదిలీపై వెళ్లిపోయారు. ఆయన స్థానంలో ఆళ్లగడ్డ తహశీల్దార్ హరినాథరావును ఇన్చార్జిగా నియమించారు. ఆయన వారంలో ఒక్కసారి కూడా కార్యాలయానికి రాకపోవడంతో విద్యార్థులు, రైతులు, ఇతర సమస్యలతో వస్తున్న ప్రజలు తహశీల్దార్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. రెగ్యులర్ తహశీల్దార్ లేకపోవడంతో సిబ్బంది కూడా విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రుద్రవరం మండలానికి రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న కార్యాలయం

సామరస్యంగా పంటలు వేసుకోవాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

శ్రీశైలం నీటి ముంపు పొలాల్లో పంటలను సామరస్యంగా సాగు చేసుకోవాలని ఆత్మకూర్ ఆర్డీవో దాసు సూచించారు. నీటి ముంపు పొలాల కోసం గొడవ పడుతున్న పికె ప్రాగటూరు గ్రామంలో ఆర్డిఓ దాస్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు. శ్రీశైలం నీటి ముంపునకు గురైన పొలాలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చిందన్నారు. ఈ పొలాలపై ఎవరికి ఎటువంటి హక్కు లేదన్నారు. మానవతా దృక్పథంతో ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అందువల్లే రైతులు పొలాలను సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ పొలాల కోసం కోసం ఘర్షణలు పడి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పొలాల కోసం గ్రామాలలో ఘర్షణలు పడితే ఎవరిని పంటలు సాగు చేసుకోనివ్వమని హెచ్చరించారు. సామరస్యంగా సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ భారతి, ఎస్సై నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆర్డీవో దాసు

ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

- ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ

ప్రజాశక్తి - చాగలమర్రి

ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఏపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఏపి ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం రెవెన్యూ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో ఏపిలోని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఆధారంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. బిల్లు ప్రవేశ పెట్టకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డప్పు, చర్మ కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు చిన్న ఓబులేసు, నాయకులు విజయకుమార్, పాములేటి, నడిపి ఓబులేసు, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

జిల్లాలో అభివృద్ధి శూన్యం

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య.

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాగా మారి సంవత్సరం అయినా నేటికీ అభివృద్ధి చెందలేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, అధికార ప్రతినిధి ఉకొట్టు వాసు పేర్కొన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ పాలకపక్షం, ప్రతిపక్షం నంద్యాల జిల్లాను అభివృద్ధి చేశామని ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు తప్ప నంద్యాలలో జరిగిన అభివృద్ధి మొత్తం గతంలో దివంగత ప్రధానమంత్రి పివి నరసింహారావు హయాంలోనే జరిగిందన్నారు. నాడు రైల్వే లైను, నేషనల్ సీడ్స్, మహానంది అగ్రికల్చర్ ఫారం, వెలుగోడు రిజర్వాయర్, గోరుకల్లు రిజర్వాయర్, అలగనూరు రిజర్వాయర్ ద్వారా రైతులకు సాగు, తాగు నీరు సమృద్ధిగా అందేదన్నారు. సమ్మర్ స్టోరేజ్‌గా ట్యాంక్ తాగునీరు, రవాణా వ్యవస్థ, చిత్తూరు జాతీయ రహదారిగా జరిగిన అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. పాలకపక్షం చేసిన అభివృద్ధిలో ఇంతవరకు ఏ ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదన్నారు. నేడు ఎమ్మెల్యే, ఎంపీ ఇద్దరు గడపగడపకు తిరుగుతూ నవరత్నాల గురించి ప్రచారం చేసుకుంటున్నారే తప్ప సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు బి.శివారెడ్డి, ఉపాధ్యక్షులు ఆనందరావు, పెట్నికోట మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖాదర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న చింతలయ్య

సమయపాలన పాటించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - రుద్రవరం

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీవో మధుసూదనరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ఎర్రగుడిదిన్నె సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి దరఖాస్తులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు చూపాలన్నారు. స్పందన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన గుడ్లు, ఆహార పదార్థాలను ఇవ్వాలన్నారు. ఆయన వెంట ఆర్డబ్ల్యూసీ ఏఈ,ప్రమోద్ పంచాయతీ కార్యదర్శి ఓబులేసు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ ఆనంద్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాణ్యం

ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ కంటే గొప్పగా తీర్చిదిద్ది పిల్లలను విద్యావంతులుగా మారుస్తున్నమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పాణ్యంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాబార్డ్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను, మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. త్వరలోనే పాఠశాల ప్రహరీ కూడా పూర్తి చేసి విద్యార్థులకు చక్కటి క్రీడ మైదానాన్ని అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి పల్లవి, ఎంఇఒ కోటయ్య, హెచ్ఎం జిలాన్ భాష, వైసిపి నాయకులు సూర్య నారాయణ రెడ్డి, చందమామ బాబు, పాలం చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ పాఠశాలను ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి - పగిడ్యాల

మండల కేంద్రం పగిడ్యాలలోని ఎంపిపి మెయిన్ పాఠశాలను ఎంఇఒ సుభాన్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడారు. ఒకటవ తరగతి నుంచే విద్యార్థులకు విద్యపై మక్కువ పెంచుకునేలా బోధిస్తే ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి చదువు సామర్థ్యాన్ని పెంపొందించుకునే విధంగా, అర్థమయ్యే రీతిలో ఆడుతూ పాడుతూ విద్యను బోధించాలన్నారు. అనంతరం విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాల రికార్డులను, విద్యార్థుల హాజరు శాతాన్ని తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంఇఒ

KANAKADURGA
FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : - - ఫస్ట్‌ఫ్లోర్, కొత్తపేట, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురు, డోన్.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 24.04.2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 318.94 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో తాగునీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు సర్పంచి కాళ్లూరి శ్వేత కుమారి, వైసిపి నాయకులు మరమ్మతులు పనులు మంగళవారం చేపట్టారు. గ్రామంలో స్మశానంలో, హైస్కూల్ దారిలో ఉన్న చేతి పంపులకు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచి దంపతులు శ్వేతకుమారి, ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒఆర్ఎస్, మెడికల్ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - చాగలమర్రి : చాగలమర్రి మండలంలోని ఉపాధి సిబ్బందికి ఓఆర్ఎస్, మెడికల్ కిట్లను ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, ఎంపీడీవో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒఆర్ఎస్, మెడికల్ కిట్లు సక్రమంగా ఉపాధి కూలీలకు అందేలా చూడాలని తెలియజేశారు. ఏపీవో నిర్మల, ఏవో చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీని కలిసిన అపుస్మా నాయకులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయం సాధించిన ఎంవి రామచంద్రారెడ్డిని కడప పట్టణంలో మంగళవారం ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) నంద్యాల డివిజన్ అధ్యక్షుడు అమీర్ భాష మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఆయనను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి తన విజయానికి కృషి చేసిన అమీర్ భాషకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జిల్లా ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల నూతన జిల్లాగా ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా నంద్యాల ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలలో ఆర్డీఓ శ్రీనివాసులు, ఏఓ ప్రియ దర్శిని, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రవీంద్ర పాల్ తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అనంతపురం జిల్లాలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో భూమా నాగిరెడ్డి తనయుడు, టిడిపి యువ నేత జగత్ విఖ్యాత్ రెడ్డి, ఆళ్లగడ్డ నుంచి పలువురు నాయకులతో కలిసి మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్‌తో పాటుగా భూమా జగత్ విఖ్యాత్ నడిచారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అభివాదం చేస్తూ కొనసాగిన లోకేష్ పాదయాత్రలో పిన్న వయసుడైన జగత్ విఖ్యాత్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన ఆత్మకూరు
సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
సక్సెషన్ ఓపి నెంబరు 2/2023
గొట్టెముక్కల సుదారాణి
గొట్టెముక్కల వెంకటలక్ష్మమ్మ ... పిటిషనర్లు
-Vs-
లేరు .... రెస్పాండెట్స్

పబ్లిక్ నోటీస్

పత్రిక ప్రకటన మూలముగా తెలియజేయడము ఏమనగా పై కోర్టులో అర్జిదారులు సక్సెషన్ సర్టిఫికేట్ కొరకు అర్జీ దాఖలు చేసి ఉన్నందున ఇందు మూలముగా ఎవ్వరికైన ఎమైన ఆక్షేపనలు ఉన్న ఎడల మీరు తేది 28-4-2023 పై కోర్టులో హాజరు అయి తెలుపుకొనవలెయును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
పిటిషనర్స్ తరపు న్యాయవాది
పి. వెంకటనరసింహులు, B.A. LLB
ఆత్మకూరు. కర్నూలు జిల్లా.
సెల్ : 9866178806